సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
గురువారం, ఆగస్టు 08, 2024



WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్:99854 44342

# పల్లెల్లో స్వచ్ఛదనం పచ్చదనం పాటించాలి

- ప్రజలను భాగస్వామ్యం చేయాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా
- సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి


నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రాం ను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ పర్యవేక్షణకు ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు సంచాలకులు శృతి ఓఝాను రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ప్రత్యేక అధికారిగా నియమించింది. సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి బుధవారం సిరిసిల్ల జిల్లాలో పర్యటించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ అమలు తీరును తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల నేరెళ్ల గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ అమలు పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు.

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)

# చేనేత కళాకారుల నైపుణ్యం అపురూపం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : చేనేత కళాకారుల నైపుణ్యం అపూర్వమైనదని ప్రభుత్వ విప్ , వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. పాత బస్టాండ్ నూతన్న విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు చేయూత అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. చేనేత కార్మికుల నైపుణ్యం అపురూపమైందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కే కే మహేందర్ రెడ్డి, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ శాఖ ఏడీ సాగర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

### ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధి లోని, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలి పై స్థానిక ప్రధానోపాధ్యాయుడు కావాలని వంట చేసిన తర్వాత మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారిపై కక్ష పెట్టుకున్న హెచ్ఎం పిల్లలు భోజనం చేసినాక నలుగురు పిల్లల ప్లేట్లలో కారంపొడి వేసి ఫొటోలు తీసి దాన్ని వైరల్ చేసి ఆ ఏజెన్సీని తొలగించి మరొక ఏజెన్సీకి పెంటడం కోసం కుట్ర చేశారని ఏఐటీయూసీ మ ధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఏజెన్సీ నిర్వాహకురాలీ బదనాంకు కారణమైన హెచ్ఎంపై చ ర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఈవో దుర్గాప్రసాద్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు . అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకొని మధ్యాహ్న భోజన ఏజెన్సీకి నిర్వాహకురా లోకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల మధ్యా హ్న భోజన అధ్యక్షులు భూమయ్య ఉషారాణి అలీ వీరేశం కార్మికులు పాల్గొన్నారు.



## సేవాలాల్ సేన రాష్ట్ర మహా సభల కరపత్రాలు ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుల స్వగృహంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ చేతుల మీదుగా సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు సీతారాం నాయక్ రాథోడ్ మాట్లాడుతూ... ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు నెల 9న శుక్రవారం నాడు సేవలాల్ సేన రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆయన బంజారా, గిరిజన, ఆదివాసి నాయకులకు కోరారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడిత్య తారసింగ్ నాయక్, ఉపాధ్యక్షులు కిషన్ నాయక్ ,కార్యదర్శి సురేష్ నాయక్, సలహాదారులు పక్కిరా నాయక్ ,కోర్ర రవి నాయక్,జైహీరాం నాయక్, పుండలిక్, రవి, సంతోష్ ,పలు తాండల నాయక్ లు, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో స్వచ్ఛదనం - పచ్చదనం పాటించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా
- సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం ప్రోగ్రాం ను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా అన్నారు.స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ పర్యవేక్షణకు ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు సంచాలకులు శృతి ఓఝాను రాజన్న సిరిసిల్ల , జగిత్యాల జిల్లాలకు ప్రత్యేక అధికారిగా నియమించింది. సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి బుధవారం సిరిసిల్ల జిల్లాలో పర్యటించి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ అమలు తీరును తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల నేరెళ్ల గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ అమలు పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీలు, వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో ఆగస్టు 5 , 6 తేదీలలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలు , గుర్తించిన సమస్యలు వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రత్యేక అధికారుల అనుభవాలను మండలాల వారీగా ఆమె అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ అమలు తీరు, జిల్లాలో తీసుకున్న చర్యలు, రూపొందించుకున్న ప్రణాళికలు వంటి పలు అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి అధికారి శృతి ఓఝా మాట్లాడుతూ స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని, కిందిస్థాయి సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు ఎప్పటికప్పుడు అందిస్తూ వారిని సరైన మార్గంలో గైడ్ చేయాలని అన్నారు. సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రోడ్ల గుంతలు పూడ్చే ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి , మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ప్రారంభం

## జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్




**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఈ ఏడాది ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఆరవ ఎడిషన్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆగస్టు10 లోపు దరఖాస్తులు సమర్పించాల్సిందిగా సమస్య పరిష్కార ఆలోచన లు ఉన్న ఆవిష్కర్తనులందరి ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అత్యంత ఆకర్షణీయమైన ఆవిష్కరణలకు గుర్తింపుతో పాటు మద్దతు కూడా లభిస్తుందని అన్నారు.

**అవగాహన ర్యాలీ..**

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్ర ప్రధాన కార్యాలయం ఇన్నోవేషన్ 2024 ప్రచారంలో భాగంగా వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం లో శివనగర్ జిల్లా పరిషత్ స్కూల్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివో రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, ఈ ఎండి శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ అనిల్, స్కూల్ ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారులకు సన్మానం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణం గణేష్ నగర్ లోని జగదాంబ చేనేత సహకార సంఘంలో చేనేత కళాకారులకు బిజెపి ఆధ్వర్యంలో బుధవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కళ లకు జీవితం ధారపోసిన కళాకారుల నైపుణ్యం గొప్పదని అన్నారు. కార్యక్రమంలో బిజెపి చేనేత సెల్ కన్వీనర్ తౌటు రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్, గాజుల సదానందం, గుండెల్లి వేణు, అంకారపు రాజు, మోర రవి, అల్వాల నరహరి, మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# మహిళల భద్రత.. మొదటి ప్రాధాన్యత

## ఎస్పీ అఖిల్ మహాజన్

## సిరిసిల్లలో అవగాహన సదస్సు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** మహిళల భద్రత కే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం సిరిసిల్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యపరిచి ఉద్దేశంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మహిళలకు రక్షణ, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ క్రైమ్ ఇతర అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న క్రమంలో జాగ్రత్తగా ఉండాల్సిందిగా సూచించారు. విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణ పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్, సిఐ కృష్ణ, షీ టీం ఏఎస్ఐ ప్రమీల, షీ టీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## కోటగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లిలో బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ కోటగిరి తెల్ల రవన్న యువసేన సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బీడీ కార్ఖానాలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో సుమారు 100 మంది మహిళలకు కంటి పరీక్షలను జరిపారు. కంటి సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఐ డ్రాప్స్ మందులను అందజేశారు. మోత బిందు శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న వారిని గుర్తించి ఉచితంగా శాస్త్ర చికిత్సలు జరిపేలా ఏర్పాటు చేశారు. కంటి అద్దాలు అవసరమున్న వారిని గుర్తించి వారికి త్వరలోనే ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామని తెల్ల రవన్న యువసేన అధ్యక్షులు తెల్ల రవికుమార్ తెలిపారు. పదిమందికి మోతే బిందు శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వీరందరికీ ఉచితంగా శస్త్ర చికిత్సలు జరిపిస్తామని తెలిపారు. 20 మందికి కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు వైద్య పరీక్షలు గుర్తించడం జరిగిందని వీరందరికీ వారం రోజుల్లో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు సతీష్ ,మాజీ వార్డు సభ్యులు అరుణ్ కుమార్ గౌడ్, బీడీ కార్మిక సంఘం నాయకురాలు శకుంతల, లైన్స్ ప్రతినిధులు హనుమంతరావు పటేల్, కప్ప సంతోష్, కోయగూర శ్రీకాంత్, రుద్రంగి సందీప్, చెర్రీ, బర్ల అర్పిత్, దామరంచ సంతోష్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

### మందకృష్ణ మాదిగ.. 30శాతం రిజర్వేషన్ కల్పించు,

## ఎస్సీ వర్గీకరణ కాదు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాల మాల మహానాడు నాయకులు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇచ్చినందుకు వ్యతిరేకంగా మాల మహానాడు నాయకులు రస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా రాస్తారోకో కార్యక్రమం సందర్భంగా సాయన్న మాట్లాడుతూ.. మాలలు మాదిగలు కలిసి మెలిసి ఉండడంతో బిజెపి కేంద్ర ప్రభుత్వం సహించుకోలేక మాల మాదిగలను విడదీసి వర్గీకరణ తీర్పు ఇచ్చినందుకు మాలలందరం ఖండిస్తున్నామని అన్నారు.కులాలను విడదీసి పరిపాలించి కులాల మధ్య చిచ్చు పెట్టడానికి వర్గీకరణ చేయడం జరిగిందని మండిపడ్డారు. ఇంతటితో ఈ ఉద్యమాన్ని ఆపకుండా డివిజన్ స్థాయిలో జిల్లా స్థాయిలో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .మోడీ డౌన్ డౌన్ చంద్రబాబు నాయుడు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి మండలాల ఉపాధ్యక్షులు ఖాలే సాయిలు, పుప్పల సైదయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు పాల గంగారం, జంగం సాయిలు, కొత్తపల్లి పుప్పల మారుతి, సతీష్ కుమార్,గంగారాం,సైదయ్య, కొల్లూరు దిగంబర్ రమేష్, కోడిచర్ల మాజీ సర్పంచ్ ఈరువంతరావు పవన్ సాయి, సాయిబాబా, నాగార్జున కారేగాం రామచందర్, ఎత్తోండ తుకారం, పోతంగల్ అధ్యక్షులు వీరేందర్ పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చేనేత దినోత్సవం




### పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జగద్గిరి గుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం మొదలుకొని తెలంగాణ ఉద్యమం వరకు చేనేత కార్మికుల భాగస్వామ్యం మరువలేనిదన్నారు. చేనేత కార్మికుల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్ల దత్తాత్రేయ, రాజేష్, గణేష్, ప్రభాకర్, శివ, జయరాం, రాజు, శ్రీనివాస్, రవీందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

### కళాశాల ప్రిన్సిపాల్ ఖైసర్‌పాషా

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఖైసర్ పాషా కళాశాల విద్యార్థుల కోసం బసౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. కళాశాల సమయం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలకు చదువు కోసం విద్యార్థులు వస్తారని బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ తో తెలిపారు. ఆయన వెంట కళాశాల అధ్యాపకులు ఉన్నారు.



## గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం పాటించాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండలంలోని ఎత్తోండ క్యాంప్, యద్గార్ పూర్, సోంపూర్, టాక్లి గ్రామాలలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎంపీవో చందర్ గ్రామాలను సందర్శించారు. ఎత్తోండ క్యాంప్ లో పశు వైద్య కేంద్రం వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు. యాద్గర్ పూర్ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం పరిచి మురికి కాలువల పుడికలు తొలగించారు. ఇరువైపుల బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ పారిశుద్ధ కార్మికులకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. దోమలేడిగి గ్రామంలో నీటి ట్యాంకు వద్ద నిలిచిపోయిన నీరును తొలగించారు. పల్లె దవఖాన వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాత బస్టాండ్ లోని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చేనేత కార్మికుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల కు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నారు అని తెలిపారు.

# ధనుష్ జోడీగా

కథాంశాల ఎంపికలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నది బాలీవుడ్ కథానాయిక కృతిసనన్. యాక్షన్ చిత్రాలతో పాటు లవ్‌స్టోరీస్‌కు ప్రాధాన్యతనిస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో 'తేరే ఇష్క్ మే' పేరుతో ఓ సినిమా తెరకెక్కనుంది. కథాంశాల ఎంపికలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నది బాలీవుడ్ కథానాయిక కృతిసనన్. యాక్షన్ చిత్రాలతో పాటు లవ్‌స్టోరీస్‌కు ప్రాధాన్యతనిస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో 'తేరే ఇష్క్ మే' పేరుతో ఓ సినిమా తెరకెక్కనుంది. 'రాంజనా' (2013) తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ సినిమా బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ చివరకు కృతిసనన్‌ను ఖరారు చేశారని సమాచారం. 'రాంజనా' తరహాలోనే హృద్యమైన ప్రేమకథాంశం కావడంతో కృతిసనన్ వెంటనే ఈ సినిమాకు ఓకే చెప్పిందట. అక్టోబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనున్న ఈ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు.

